ప్రజాశక్తి

శుక్రవారం 23 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

పోర్టు నిర్మాణంలో పురోగతి

ఎంఎల్ఎ పేర్ని నాని

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ పేర్ని

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

'కృష్ణా జిల్లా వాసుల దశాబ్దాల కల ఫలిస్తోంది. బందరు పోర్టు నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి' అని మాజీ మంత్రి, బందరు ఎంఎల్ఎ పేర్ని వెంకట్రామయ్య(నాని) చెప్పారు. బందరు మండలం తపశపూడి గ్రామంలో సముద్ర తీరాన జరుగుతున్న పోర్టు నిర్మాణ పనులను గురువారం మీడియా బృందంతో కలిసి నాని పరిశీలించారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ ఎన్నికలకు 10 నెలల ముందు జగన్‌మోహన్‌రెడ్డి పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించడాన్ని ఎన్నికల స్టంట్ అంటున్నవారంతా.. ఈ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి సంతోషిస్తారన్నారు. ఈ పరిస్థితుల్లోనే పోర్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని నెలనెలా మీడియాతో కలిసి సందర్శించి పనుల్లో పురోగతి గురించి ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. 30 నెలల్లో పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కాంట్రాక్టు సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నా సిఎం జగన్ సూచనతో 24 నెలల్లోనే పూర్తి చేయడానికి అంగీకరించిందన్నారు. సిఎం దక్షిణ బ్రేక్ వాటర్ పనులు ప్రారంభించిన నెల రోజుల్లోనే కాంట్రాక్టు సంస్థ మెఘా ఇంజినీరింగ్ నిర్మాణ పనుల్లో ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఇప్పటికి 2,075 మీటర్ల దక్షిణ బ్రేక్ వాటర్ నిర్మాణానికిగాను 190 మీటర్లు, 250 మీటర్ల ఉత్తర బ్రేక్ వాటర్ వర్కులో 100 మీటర్లుపైగా పనులు జరిగాయని తెలిపారు. బెర్తుల నిర్మాణానికి సంబంధించి ఈనెల 30 వ తేదీ నుంచి సాయిల్ టెస్ట్ (మట్టి నాణ్యత పరీక్షలు) జరగనున్నాయని, ఈ పరీక్షల ఆధారంగానే బెర్తుల డిజైన్లను రూపొందిస్తారని పేర్కొన్నారు. పోర్టు వద్ద బొగ్గు, ఇనుము వంటి బల్క్ కార్గో స్టోరేజీ ప్రాంతాన్ని, మలేషియా నుంచి తీసుకు వచ్చిన ఆధునిక యంత్రాలతో గ్రౌండ్ ఇంప్లిమెంట్ మెథడ్‌లో సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దీనికిగాను మూడు ఎకరాల్లో పనులు పూర్తయ్యాయన్నారు.

కూలిన భారీ వృక్షం

భారీ వర్షం

నేలకొరిగిన భారీ వృక్షాలు

ప్రజాశక్తి -నందిగామ : ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉధృతంగా వీచిన ఈదురు గాలులకు భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. నందిగామ ప్రభుత్వాసుపత్రిలో 50 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న భారీ వక్షం నేలకొరిగింది. భారీ వక్షం ఒక్కసారిగా నేలకొరగడంతో ఆరు బైక్లు ధ్వంసమయ్యాయి. అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వృక్షం అడ్డంగా పడడంతో ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు, రోగులు బయటకు రావడానికి ఇబ్బందులు పడ్డారు. అధికారులు భారీ వక్షం కొమ్మలు నరికించి రాకపోకలకు వీలు కల్పించారు. వర్షానికి పట్టణంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పాత బస్టాండ్ సెంటర్లో జాతీయ రహదారిపై వరద నీరు నిలిచింది. పాత బస్టాండ్ సెంటర్లోని ఓ రైస్ మిల్లులోకి నీరు చేరడంతో బియ్యం తడవకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకున్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, చిత్రంలో కాశీనాథ్, సత్యబాబు తదితరులు

సమ్మెకు సైతం సిద్ధం

ధర్నాలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాధ్

ప్రజాశక్తి-విజయవాడ : మునిసిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మునిసిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) ఎం.శ్యామలకు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి పెద్దఎత్తున హాజరైన కార్మికులనుద్దేశించి కాశీనాథ్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. వారిని పర్మినెంట్ చేస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని నాలుగేళ్ల గడిచినా సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అమలు చేయలేదన్నారు. వేతనాలను కూడా సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. పబ్లిక్ హెల్త్ కార్మికులకు మూడు నెలలుగా హెల్త్

(మిగతా 6లో)

1న కృష్ణాజిల్లాలోకి 'పోలవరం పోరుయాత్ర'

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు వెల్లడి

విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపు

ప్రజాశక్తి - గన్నవరం : పోలవరం నిర్వాసితుల సమస్యపై ఈనెల 20న నెల్లిపాక నుండి 'పోలవరం పోరుయాత్ర' పేరుతో సిపిఎం చేపట్టిన మహా పాదయాత్ర జూలై 1, 2 తేదీల్లో గన్నవరం నియోజకవర్గంలో సాగుతుందని ఆ పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తెలిపారు. ఈ మహా పాదయాత్రలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గన్నవరంలోని అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో గురువారం సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సిపిఎం, ప్రజా సంఘాల విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 1న పాదయాత్ర హనుమాన్‌జంక్షన్ చేరుకుంటుందని, అక్కడి నుండి జాతీయ రహదారి మీదుగా అన్ని గ్రామాలను కలుపుకుంటూ గన్నవరం చేరుకుంటుందని తెలిపారు. 2వ తేదీన గన్నవరం నుండి బయలుదేరి పురుషోత్తపట్నం, ముస్తాబాద మీదుగా విజయవాడకు వెళుతుందని తెలిపారు. ఈసందర్భంగా ప్రతి గ్రామంలో పాదయాత్రకు రైతులు, కౌలుదారులు పెద్దఎత్తున స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలన్నారు. హనుమాన్‌జంక్షన్, గన్నవరం సెంటర్లలో జరిగే బహిరంగ సభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను ప్రతి రైతుకు అర్థమయ్యేలా వివరించి వారిని ఈ ఉద్యమంలో భాగస్వాములు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐదు కోట్ల మందికి మేలు జరుగుతుందన్నారు. అలాంటి ప్రాజెక్టును పూర్తి చేయడంలో పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారని, నిర్వాసితుల సమస్యలను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతత్వంలో మహా పాదయాత్ర సాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, మండల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

విద్యుత్ భారాలతో ముద్రణ రంగం కుదేలు

నోటీసులు జారీ చేస్తున్న అధికారులు · ప్రశ్నార్థకంగా 10వేల మంది జీవనోపాధి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ కారల్ మార్క్స్ రోడ్డులో ఓ వ్యక్తి ప్రింటింగ్ ప్రెస్ నడుపుతున్నారు. బి దుర్గాదేవి పేరుతో రెండో కమర్షియల్ కేటగిరిలోని 1వ ఉప కేటగిరీ కింద విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. గవర్నర్‌పేట పరిధి కింద ఆయన విద్యుత్ కనెక్షన్ నంబరు 6423353002843. కమర్షియల్ కేటగిరీ అయినందున 10.52 కిలో వాట్ల వరకు విద్యుత్‌ను ఉయోగించుకునేందుకు లోడ్‌ను అనుమతించారు. అనుమతించిన మేరకు విద్యత్‌ను వినియోగిస్తున్నారు. అయితే ఈ ఏడాది మేలో వాడుకున్న విద్యుత్‌కు డబ్బులు చెల్లించాలని జూన్ మొదటి వారంలో అధికారులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. అందులో సరాసరి 504 యూనిట్లు వాడుకున్నట్లు చూపారు. అంతేగాక వినియోగ ఛార్జీల కింద రూ.7397.05 చెల్లించాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఆ మేరకు కరెంట్ వినియోగించుకున్నందున దానికి తగినట్లుగా బిల్లు చెల్లిండం వరకు బాగానే ఉంది. అయితే ఇక్కడి నుంచే అసలు దోపీడీ ప్రారంభమైంది. అసలు బిల్లు కాకుండా మరో రూ.2,338 చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వీటిల్లో స్థిర ఛార్జీల కింద రూ.825, కస్టమర్ ఛార్జీల కింద రూ.45, విద్యుత్ సుంకం కింద రూ.797, ఆలస్య రుసము కింద రూ.150, ట్రూ అప్ ఛార్జీల కింద రూ.210, మే 2021 సంవత్సరంలో ఇంధన కొనుగోలు సర్దుబాటు ఛార్జీల కింద రూ.67.94, ఏప్రిల్ 2022లో ఇంధన కొనుగోలు సర్దుబాటు ఛార్జీల కింద రూ.242 చెల్లించాలని పేర్కొన్నారు. వెరసి రూ.9735 బిల్లు చెల్లించాలని నోటీసు ఇచ్చారు. ఇవి కాకుండా మునుపటి బకాయిల కింద మరో రూ.5916 చెల్లించాలని నోటీసుల్లో పేర్కొనడం గమనార్హం. ఇలా మొత్తం కలిపి నెల బిల్లు రూ.15,651 చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. బిల్లులో పేర్కొన్న మొత్తాన్ని జూన్ 17లోగా చెల్లించని పక్షంలో జూలై 3 నుంచి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని హెచ్చరికలు పంపారు. విద్యుత్ నిత్యావసరం, అది లేకపోతే ముద్రణ యంత్రాలు పని చేయవు. అవి పని చేయక పోతే వ్యాపారం లేదు, వ్యాపారం లేకపోతే కుటుంబ పోషణ కష్టంగా మారే అవకాశం ఉన్నందున చేసేదేమీ లేక ఇచ్చిన బిల్లు కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా కరెంట్ బిల్లుల పేరుతో ప్రభుత్వం వినియోగదారులను దోపిడీ చేస్తోంది. స్థిర ఛార్జీలు, విద్యుత్ పన్ను, ఆలస్య రుసుము, ట్రూ అప్ ఛార్జీలు ఇలా సుమారు ఏడు రకాలైన భారాలు వేసి ఛార్జీలను వసూలు చేస్తూ వినియోగదారుల నడ్డి విరిస్తోంది. గత రెండు మూడు నెలల నుంచి ఈ రకమైన బాదుడు ఎక్కువైంది. వినియోగించిన విద్యుత్‌కు చెల్లించాల్సిన ఛార్జీల కంటే అదనంగా వేసే ఛార్జీలే తడిసి మోపెడవుతున్నాయి. దీంతో ప్రింటింగ్ ప్రెస్‌లు కుదేలవుతున్నాయి. భారాలు అధికమవుతుండటంతో వాటిని నడప లేని దుస్థితి నెలకొంటోంది. విజయవాడ నగరంలో సుమారు 550 నుంచి 600 వరకు చిన్నా, మధ్య తరహా ప్రింటింగ్ ప్రెస్‌లు ఉన్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా వీటిపై సుమారు 10వేల మంది ఆధారపడి జీవిస్తున్నారు. కరోనా నుంచి కోలుకుంటున్న సమయంలో అధిక విద్యుత్ బిల్లులు ప్రింటింగ్ ప్రెస్‌లకు తలకు మించిన భారంగా మారాయి. ఈ ప్రెస్‌లన్నీ దాదాపు అద్దె భవనాల్లో నడుస్తున్నవే. టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్‌ల వ్యాపారం కూడా అంతంత మాత్రంగానే ఉంటోంది. పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచితే కస్టమర్లు రావడం లేదు. దీనికితోడు రా మెటీరియల్, లేబర్ ఛార్జీలు కూడా బాగా పెరిగాయి. దీంతో అటు అద్దెలు చెల్లించలేక, ఇటు కరెంట్ ఛార్జీలు చెల్లించ లేక నిర్వాహకులు ఆందోళనలకు గురవుతున్నారు.



భారీగా వచ్చిన విద్యుత్ బిల్లు

ఎత్తిపోతల పథకం నూతన మోటార్లు ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : మండలంలోని వి.అన్నవరం గ్రామంలో ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ కు నూతనంగా ఏర్పాటు చేసిన మోటార్లను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు పంట భూములకు నీటిని విడుదల చేశారు. ముందుగా ఎత్తిపోతల పథకం నూతన కమిటీ చైర్మన్ గా ఎంపికైన వల్లాపూరి నవీన్ కుమార్, వైస్ చైర్మన్ బోయపాటి సుబ్బారావు లను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనులు కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం వాటి పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. వీ.అన్నవరం గ్రామ ఎత్తిపోతల పథకం యొక్క మోటార్లు పాడైపోవడంతో పంట పొలాలకు సక్రమంగా నీరు అందక రైతులు ఇబ్బంది పడ్డారని.. నేడు మోటార్లకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. ఖరీఫ్ సీజన్ లో పంటలు సాగు చేస్తున్న రైతులకు సాగునీరు అందించేందుకు మూడు మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. రైతులు సక్రమంగా నీటి వాటాను వినియోగించుకోవాలని, పంటలు కాపాడుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, గ్రామ సర్పంచ్ జమ్ముల వరబాబు, గ్రామ పార్టీ కన్వీనర్ జమ్ముల శేషగిరిరావు, సొసైటీ చైర్మన్ జమ్ముల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .

పెయింటింగ్ కాంట్రాక్టర్‌పై బిల్డర్ దాడి

ప్రజాశక్తి - భవానీపురం : పెయింటింగ్ పని చేసి డబ్బులు అడిగిన పెయింటింగ్ కాంట్రాక్టర్‌ను బిల్డర్ దాడిచేసి సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విజయవాడ గుంటుపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం ఎస్టీ కాలనీలో కలక భాస్కరరావు కుటుంబంతో కలసి నివాసం ఉంటున్నారు. భాస్కరరావు పెయింటింగ్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తూ, ఎన్.ఎస్. టివిలో రిపోర్టర్‌గా పనిచేస్తుంటాడు. గత రెండు నెలలు నుండి గొల్లపూడి పోస్టాఫీసు నందు గల పాటిబండ్ల సతీష్ కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్‌కు పెయింటింగ్ వర్కు ఒప్పుకున్నాడు. అందుకు గాను పెయింటింగ్ కాంట్రాక్ట్ రూ. 2 లక్షల 70 వేలు తీసుకున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 6వ తేదీన భాస్కరరావు బిల్డింగ్‌కు పెయింటింగ్ పని మొదలు పెట్టాడు. అయితే వారం, వారం ఇచ్చే పేమెంట్ ఇవ్వకుండా బిల్డర్ సతీష్ ఇబ్బంది పెడుతుండటం, రూ. లక్షా 30 వేలు పని చేసి వుండటంతో, రెండు వారాలు పెయింటింగ్ కాంట్రాక్టర్ భాస్కరరావు పని నిలిపివేశాడు. అయితే బిల్డర్ సతీష్ ఫోన్ చేసి పెయింటింగ్ పనుల కోసం వర్కర్స్‌ను పంపమని చెప్పటంతో పనికి వెళ్లిన బాస్కరరావు, మరో ముగ్గురు కూలీలపై సతీష్ దాడి చేశారు. చంపుతామని బిల్డర్ సతీష్ బెదిరిస్తున్నట్లు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో పెయింటింగ్ కాంట్రాక్టర్ భాస్కరరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి విచారణ చ

బ్యాగ్‌ను అప్పగిస్తున్న వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి, సిబ్బంది

పోగొట్టుకున్న రూ.4 లక్షలు అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బైక్ పై వెళ్తూ రూ. 4 లక్షల క్యాష్ బ్యాగ్‌ను ఈనెల 21వ తేదీ రాత్రి వన్‌టౌన్ స్టేషన్ పరిధిలోని ప్రాంతంలో ఓ వ్యక్తి జారి పడేసుకున్నాడు. దీంతో సంబంధిత వ్యక్తి వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నీలి వెంకట యుగంధర్ సతీష్ కుమార్ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుడికి సంబంధించిన నగదు రూ. 4 లక్షలు బ్యాగ్‌ను తన ద్విచక్ర వాహనంలో పెట్టుకుని ఈనెల 21వ తేదీ బుధవారం వన్‌టౌన్ సమారంగం సెంటర్‌లో ఒక షాపు వద్దకు వస్తుండగా డబ్బులతో ఉన్న బ్యాగ్ జారి పడిపోయింది. పరిస్థితిని వెంకట యుగంధర్ సతీష్ కుమార్ వన్‌టౌన్ పోలీసులకు తెలియపరిచాడు. దీనిపై స్పందించిన వన్‌టౌన్ సిఐ రావి సురేష్ రెడ్డి, క్రైమ్ ఎస్పై రఘునాథ్, స్టేషన్ సిబ్బంది వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా 12 గంటల వ్యవధిలో నాలుగు లక్షలు కలిగిన బ్యాగ్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి గురువారం అందజేశారు. డబ్బుల నగదు అందుకున్న వెంకట యుగంధర్ సతీష్ కుమార్ వన్‌టౌన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

విత్తనాల షాపులో తనిఖీ

ప్రజాశక్తి -తిరువూరు : విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని మం డల వ్యవసాయ అధికారిణి(ఏవో) పి.పద్మ విత్తనాల షాపు డీలర్లను ఆదే శించారు. తిరువూరు లోని విత్తనాల షాపులను ఏవో గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డ్స్ , ఇన్వాయిస్ , బిల్ పుస్తకాలను పరిశీ లించారు. రైతులు విత్తనాలు కొనేట పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని, ఆబిల్లును పంట కోసేవరకు జాగ్రత్త పరచుకోవాలని సూచించారు. రైతులు బిల్లు లేకుండా విత్తనాలు కొని మోస పోవద్దన్నారు. ఏ డీలర్ అయినా విత్త నాలు ఎంఆర్ పికి మించి అధిక ధర లకు అమ్మినట్లు తమ దష్టికి తీసుకు వస్తే వారిపై సీడ్ యాక్ట్ పరంగా చర్య లు తీసుకుంటామని తెలిపారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్ల ప్రధానోపాధ్యాయుల సమావేశం మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈసంద ర్భంగా విద్యాశాఖాధికారి డి. రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమయ పాలన పాటించి, ,ఉపాధ్యాయులు హాజరు కావాలని, ప్రతి రోజు సకాలంలో పాఠశాల అసెంబ్లీ సమావేశం నిర్వహించి, పాఠశాలకు హాజరైన విద్యార్డులు మరియు ఉపాధ్యాయుల వివరాలు ప్రతి రోజు గ్రూప్ లో పంపాలన్నారు. ఫేసియల్ హాజరు వేయాలని, యూనిఫారం ధరించి విద్యార్డులు పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజనం మెను ప్రకారం తయారు చేయించాలని, నాడునేడు పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సిలబస్ ప్రకారం అందరూ వార్షిక ప్రణాళిక,పాఠ్య ప్రణాళికను తయారు చేసుకొని విద్యార్థులకు అర్ధమయ్యేలా బోధిం చాలన్నారు.

రవీంద్ర నాయక్‌ను సత్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఈ కార్యక్రమంలో మండలంలోని 33 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రవీంద్రనాయక్‌కు సత్కారం : మండల విద్యా శాఖా అధికారి-గా బాధ్యతలు స్వీకరించిన డి,రవీంద్ర నాయక్ ను మండల యూటీఎఫ్ శాఖ అధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. మండల యూటీఎఫ్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వామి, . జిలానీ, గౌరవఅధ్యక్షులు ప్రైమర్, రామారావు పాము నాగేశ్వరావు , శ్రీనివాసరావు, లింగయ్య పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ పోలీసు కమిషనర్' కార్యక్రమం

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో జరుగుతున్న "డయల్ యువర్ పోలీస్ కమీషనర్" కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా తెలిపారు. ఈమేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్‌తో నేరుగా ప్రజలు మాట్లాడేందుకు ప్రతి శుక్రవారం "డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0866-2490613 నెంబర్ కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలును నేరుగా పోలీస్ కమీషనర్‌కు తెలియజేసుకోవచ్చునని తెలిపారు.

మాట్లాడుతున్న శ్రీరాం రాజగోపాల్

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ వీర వసంతరావు అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ వత్సవాయి శాఖ వారి సమక్షంలో వత్సవాయి మండలంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి సాధించిన గోపినేనిపాలెం హైస్కూల్ విద్యార్థులకు 5000 రూపాయలు, రెండవ బహుమతి సాధించిన వత్సవాయి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు 4000 రూపాయలు, మూడో బముమతి సాధించిన వత్సవాయి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే స్కూలు విద్యార్థులకు 3000 రూపాయలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ లహరి ప్రేమ్ నాద్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కిడ్నీ సంబంధిత వ్యాధితో గద్దల శేయస్ కుమార్ (2) బాధపడుతూ ఆంధ్ర హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. చిన్నారి తండ్రి రాజా తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బాబుకి కిడ్నీలు పూర్తిగా పాడైపోవటంతో సహాయం చేయమని దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించాడు తండ్రి. ఈ నేపథ్యంలో గురువారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరపున రూ. 10 వేలు ఆర్థిక సహాయం బాబు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం గ్రూప్ సభ్యులు సింగ్‌నగర్ కానిస్టేబుల్ రాజేష్ హాస్పిటల్‌కి వెళ్లి బాబు తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందజేశారు. పేదవారికి, ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న దీవెన ఫౌండేషన్ సభ్యులకు బాబు తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలియజేశారు.

జగ్గయ్యపేటలో 'భవిష్యత్తు గ్యారంటీ'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో 12 వ వార్డు విద్యా నగర్ లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమలో శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, వేదులాపురి అలేఖ్య, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, సామినేని మనోహర్, పాల్గొన్నారు. అలాగే మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భవిష్యత్తుకు గ్యారంటీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. కపారావు, ఆదిమల్ల వెంకన్న, యానాల గోపి, పొట్టపొంగు బాబురావు, దర్శి విజయ నరసింహారావు పాల్గొన్నారు.

నగర పరిశుభ్రతకు సహకరించాలి

- అవగాహన ర్యాలీలో సిఎంఒహెచ్ డాక్టర్ రత్నావళి

ప్రజాశక్తి-విజయవాడ : మిషన్ ఫర్ క్లీన్ కష్ణా , గోదావరి కెనాల్స్ కార్యక్రమంలో భాగంగా గత నెల రోజుల నుండి నగరంలోని ప్రధాన కెనాల్స్‌ను శుభ్రం చేయడం జరిగిందని ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళి అన్నారు. నగర పరిశుభ్రత, కెనాల్స్ క్లీనింగ్ ప్రధాన్యతను వివరిస్తూ మీసాల రాజేశ్వరరావు బ్రిడ్జి వద్ద నుంచి జింఖానా గ్రౌండ్ వరకు గురువారం అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిఎంఒహెచ్ రత్నావళి మాట్లాడుతూ...దేశ స్థాయిలో విజయవాడ నగరం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి ర్యాంక్ సాధించడమే కర్తవ్యంగా ప్రజారోగ్య విభాగం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పని చేయాలని కోరారు. దీనిలో భాగంగానే నగరం పరిధిలోని బందరు కాలువ, ఏలూరు కాలువ, రైవస్ కాలువ బుడమేరు కాలువలను పూర్తిస్థాయిలో 4,000 వేల మంది కార్మికులను ఉపయోగించి, మిషనరీలను ఉపయోగించి శుభ్రం చేయుట జరిగిందన్నారు. ముఖ్యంగా బందర్, రైవస్, ఏలూరు కాలువలు ద్వారా ప్రవహించుచున్న కష్ణ నది నీటిని దిగువ ప్రాంతముల వారు త్రాగునీటి కొరకు ఉపయోగించుచున్నారు. సదరు కాలువలకు సమీపంలో ఉన్న నివాస ప్రాంతంలో వారు వాణిజ్య ప్రాంతముల వారు వారి వద్ద ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను కాలువలలో

పడేస్తున్నారని అన్నారు. ఇటువంటి వ్యర్థాలను కెనాల్స్‌లో వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 నందు మన నగరాన్ని మొదటి ర్యాంకు తెచుటకు నగర ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, హెల్త్ ఆఫీసర్లు డా. లక్ష్మీనారాయణ, డా. ఇగ్బాల్ హుస్సేన్, డా. సురేష్ బాబు, బయాలజిస్ట్ సూర్య కుమార్ మరియు ఫ్యూచర్ పార్క్ స్కూల్ విద్యార్థులు టీచర్లు మరియు సానిటరీ సూపర్వైజర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలుచేయటానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమం అమలుపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు

ఎయిర్‌పోర్టు అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజబాబు

మాట్లాడుతూ శుక్రవారంనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని . లాంఛనంగా ప్రారంభిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ ద్వారా మండల స్థాయి వరకు అధికారులందరూ ప్రజా ప్రతినిధులతో కలిసి తప్పనిసరిగా పాల్గొని విధివిధానాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రతి ఇంటి అవసరాలను, సమస్యను తెలుసుకొని పరిష్కరించదమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రజలకు పూర్తిస్తాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న సమస్య పరిష్కారమై ప్రభుత్వ పథకాలు పొందే దిశగా ప్రజల్లో సంతృప్త స్థాయి పెరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. శనివారంనాడు పతి మండలం, మునిసిపాలిటీలో ఒక గ్రామాన్ని, వార్డును పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రజల నుండి స్పందన ఎలా ఉందో గమనించాలని వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈవో ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు డెస్కులు ఏర్పాటు చేయాలని మొదటి డెస్క్ లో వచ్చిన ప్రజల పేరు, చిరునామా రిజిస్ట్రేషన్ చేపట్టాలని, రెండో డెస్క్ లో వారి డాక్యుమెంట్ల పరిశీలన, మూడో డెస్క్ లో వారికి కావలసిన సర్వీస్ అభ్యర్ధన, నాలుగో డెస్క్ లో హెల్ప్ డెస్క్ గా గ్రామీణ పట్టణ ప్రాంతాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సహాయ సహకారాలు అందించాల్సి ఉంటుందన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

విమానాశ్రయం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

విమానాశ్రయం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలనీ, భద్రతకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని విధాలా తోడ్పదాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. రన్‌వే తదితర ప్రాంతాల్లో ఉన్న అడ్డంకులను పరిశీలించారు. అనంతరం అక్కడే అధికారులతో సమావేశమై వారి సమస్యలపై చర్చించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రన్‌వే ఉత్తరం వైపు మార్గంలో 423 ఇళ్లు ఉన్నందున విమానాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందనీ, భద్రత దృష్ట్యా వారికి ఇదివరకే పునరావాసం కల్పించినా అక్కడి నుంచి వెళ్లటం లేదని విమానాశ్రయం డైరెక్టర్ బివి సూర్య భగవానులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ఆ కుటుంబాలను అక్కడి నుండి తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రస్తుతం ఉన్న వంతెన అడ్డంకులతో విమానాలకు అప్రోచ్ లైటింగ్ సౌకర్యం సరిగా లేదన్నారు. భద్రత దృష్ట్యా దావాజీ గూడెం-పుట్టగుంట రహదారి మార్గంలో ఏలూరు కాలువపై ప్రత్యామ్నాయ వంతెన నిర్మించాల్సిందిగా డైరెక్టర్ కోరగా అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతిపాదించిన కొత్త ఏటీసీ టవర్ స్థలంలో హై టెన్షన్ విద్యుత్తు లైన్లు వెళ్తున్నందున భద్రతా దృష్ట్యా వాటిని అక్కడ నుండి మార్చాలని డైరెక్టర్ కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ వాటిని అక్కడి నుంచి మార్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట విమానాశ్రయం జేజీఎంలు పివి రామారావు, ఏ ఎస్ ఎన్ మూర్తి, ఏజీఎంలు కే వి జి సురేష్,మహేష్ ,ఎస్ఎంలు అంకిత్, దేవరాజు, శిరీష్, తహసిల్దార్ నరసింహారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు, ఎమ్మెల్యే కైలే

రైతు సమస్యలను పరిష్కరించండి

కలెక్టర్‌కు ఎంఎల్ఎ కైలే వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పెదపారుపూడి మండలంలోని పాములపాడు, మోపర్రు గ్రామాలకు చెందిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పామర్రు శాసనసభ్యులు కైలే అనీల్ కుమార్ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కోరారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో పామర్రు శాసన సభ్యులు కైలే అనీల్ కుమార్ ఆధ్వర్యంలో 50 మందికి పైగా రైతులు కలెక్టర్‌ను కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఆయా గ్రామాల్లోని తమ 120 ఎకరాల వ్యవసాయ భూములకు రెండు వైపులా ఆక్వా చెరువులు ఉన్నాయని, ప్రతి సంవత్సరం ఈ భూములు నిరంతరం వరద ముంపునకు గురౌతున్నాయని పేర్కొన్నారు. వరి సాగుకు అనుకూలంగా లేక ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్నామనివిన్నవించారు. 294 నుండి 306 వరకు గల 12 సర్వే నెంబర్లలోని తమ భూములను చేపల చెరువులుగా మార్చుకోవటానికి అనుమతి మంజూరు చేయాల్సిందిగా ఆయనను రైతులు కోరారు. రైతుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలకు అధికారులను ఆదేశించారు. జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు, పెదపారుపూడి తహసీల్దారు ఇద్దరు కలిసి క్షేత్ర పరిశీలన చేపట్టి ఆ ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితిని తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. గతంలో ఆక్వా జోన్లో చేర్చిన భూమి, ఆక్వా జోన్లో లేని భూమికి సంబంధించిన వివరాలను పరిశీలించి, ఆక్వా జోన్ లో లేని వ్యవసాయానికి పనికిరాని భూమిని ఆక్వా జోన్ లో చేర్చటానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఎన్.శ్రీనివాసరావు, పెదపారుపూడి తహసీల్దార్ వి. నాగభూషణం, గుడివాడ ఎఫ్ ఓ వి. మంజూష దోసపాడు వీఎఫ్ఎఏ కె.లక్ష్మి తిరుపతమ్మ, రైతులు కలెక్ట ర్ తో పాటు ఉన్నారు.

నీరు-చెట్టు బిల్లులు పెండింగ్ సరికాదు : టిడిపి

ప్రజాశక్తి పెదపారుపూడి

గత టిడిపి ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉంచటం సరికాదని సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. తిరుపతి జిల్లా

లోకేష్‌కు పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

రాపూరులో యువ గళం పాదయాత్రలో 132రోజు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ రాపూరు సుందర రామిరెడ్డి, కృష్ణాడెల్టా డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు, రాష్ట్ర నీరు చెట్టు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కౌవులూరి రాజ చంద్రమౌళితో కూడిన ప్రతినిధుల బృందం గురువారం కలిసింది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల్లో నీరు-చెట్టు పథకం పెండింగ్ బిల్లుల పురోగతిపై ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీరు-చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు గోపాల కష్ణారావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పనులు చేసిన రైతులు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ టీంతో సమన్వయం చేసుకొని ఇప్పటివరకు ఉమ్మడి 13 జిల్లాల్లో రాష్ట్ర హైకోర్టులో 7891 రిట్ పిటీషన్లు వేశామన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో 5024 ధిక్కార పిటీషన్లు వేశామన్నారు. వాటికి సంబంధించి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2022 నుంచి జూన్ 2023 వరకు 14 జీవోలు రూ.940 కోట్లకు ఇచ్చిందన్నారు. వాటిలో నుంచి రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.670 కోట్లు జమచేశారన్నారు. ఇంకా ధిక్కార పిటిషన్లకు సంబంధించి రూ.270 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉందని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ రైతులకు మొత్తం రూ.1277 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించేదాకా పోరాడాలని కోరారు. రైతుల ఖాతాల్లో రూ.670 కోట్లు జమ కావటానికి విశేషంగా కృషి చేసిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, సభ్యులకు అభినందనలు తెలియజేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నీరు-చెట్టు పనులు చేసిన రైతులకు అండదండగా ఉంటామన్నారు.

స్వతంత్రపురం లేఅవుట్ స్థలంపై వివాదం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం ప్రభుత్వ హాస్పటల్ ప్రక్కన ఉన్న జగనన్న లేఔట్‌లో నూతనంగా కేటాయించిన నివేశ స్థలాల లబ్ధిదారులు, గ్రామస్తుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ స్థలాన్ని గ్రామస్తుల అవసరాల కోసం ప్రభుత్వం వారు కేటాయించారని ఈ స్థలంలో నిర్మాణాలను నిలిపివేయాలని గ్రామస్తులు లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణాన్ని అడ్డుకున్నారు. గ్రామస్తుల అవసరాలకు ఈ స్థలాన్ని కేటాయిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఈ లేఔట్ రూపొందించినప్పుడు గ్రామస్తుల సమక్షంలోనే తెలిపారని గుర్తుచేశారు. గత రెండు రోజుల క్రితం తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా ఆయన నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు నిలుపుదల చేయలేదన్నారు. అందుచేత ఈ నిర్మాణాలను అడ్డుకుంటున్నట్లు వైసిపి ఎంపీటీసీ తిమ్మన నాంచారయ్య తెలిపారు. అనంతరం కోడూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎంపీటీసీ, వార్డు నెంబర్ల ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను నిలిపివేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కౌన్సెలింగ్ జరపాలి : దేవేంద్రరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా సమగ్ర శిక్ష ద్వారా పని చేస్తున్న ఆర్ట్. వర్క్ (క్రాఫ్ట్) పి.ఈ.టి, కాంట్రాక్టు టీచర్లుకు రిక్వెస్ట్, మ్యూచువల్, స్పౌజ్ బదిలీలు పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ జరపాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులుసి.హెచ్.ఎన్. దేవేంద్రరావు గురువారం సమగ్ర శిక్షజిల్లా అడిషనల్ ప్రోజెక్ట్ కో- ఆర్డినేటర్ ఏ.శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రెగ్యులర్ టీచర్ల మాదిరిగా సర్వీసు పాయింట్లు, స్టేషన్ పాయింట్లు, స్పౌజ్ పాయింట్లు కేటాయించి బదిలీలు జరపాలన్నారు. ఎలాంటి గందర గోళం లేకుండా సజావుగా జరపాలని విజ్ఞప్తి చేశారు. జె.వి.కె. కిట్ల పంపిణీలో పనిచేసిన వారికి చెల్లించే రెమ్యూనరేషన్ పెదన, మొవ్వ, కృత్తివెన్ను, గుడివాడ, గన్నవరం మొదలైన మండలాల వారు చెల్లించలేదన్నారు. మహిళలకు 5 ప్రత్యేక క్యాజువల్ లీవులుకు సంబంధించి అన్ని మండలాల ఎంఇఒలు, హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఘంటసాల విద్యార్థికి 'నవోదయ'లో సీటు

ఘంటసాల : ఘంటసాల పెద్దగూడెంకు చెందిన ఉడుముల విజయ్ కుమార్ - శివ ప్రసన్న దంపతుల కుమారుడు ఉడుముల ధీరజ్ కుమార్ గురువారం విడుదలైన జవహర్ నవోదయ పరీక్షా ఫలితాల్లో విజయం సాధించి 6వ తరగతిలో సీటు సాధించాడు. ఘంటసాల దళితవాడలో ఉంటూ కష్టపడి చదువుకుని నవోదయలో సీటు సాధించిన ధీరజ్ కుమార్ ఘంటసాల 2వ సెగ్మెంట్ ఎంపీటీసీ దిరిశం వెంకట లక్ష్మి, వైసిపి నాయకులు పిచ్చేశ్వరరావు దంపతుల మనవడు. నవోదయలో సీటు సాధించిన ధీరజ్ ను పెద్దగూడెం జై జీవన్ యూత్, గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

మృతురాలి నేత్రాలు దానం

ఘంటసాల : ఘంటసాల మండలం కొడాలి 1వ వార్డుకు చెందిన తలశిల సంపూర్ణమ్మ (85) గురువారం మృతి చెందగా వారి కుమారులు సాంబశివరావు, అచ్యుత రామయ్య, సుబ్బారావు, కుటుంబరావు, మనవళ్ళు మనవరాళ్లు సహకారంతో ఆమె నేత్రాలను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. విజయవాడ ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి ప్రవీణ్ కుమార్ నేత్రాలు సేకరించారు. సుదర్శి మానవతా సేవా సంస్థ నుంచి ఇది 178వ నేత్ర దానమని తలశిల రఘుశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా నేతల దానం మిన్న అని అన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

చల్లపల్లి : నిబద్ధతతో కూడిన పనితీరు, విశేష కృషితో నిమ్మగడ్డ పాఠశాలకు జిల్లాస్థాయి గుర్తింపు తీసుకొచ్చిన ఉపాధ్యాయినీలు ఆదర్శనీయులని పలువురు కొనియాడారు. మండల పరిధిలోని నిమ్మగడ్డ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన కె.సీత,కె. మాధవి లత లకు గ్రామంలో ఘనంగా పౌరసన్మానం జరిగింది. ముఖ్య అతిథులుగా న్యాయశాఖ డిప్యూటీ కార్యదర్శి వెలగపల్లి వెంకటేశ్వరరావు, పీఆర్టీయూ రాష్ట్ర నేత దేవరపల్లి సురేష్‌లు పాల్గొన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో నిమ్మగడ్డ ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు పొందటంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా సీత, మాధవిలతలను గ్రామస్తులు మెమొంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రముఖులు సిహెచ్ కోటేశ్వరరావు, సంగీతారావు, ఎంపిటిసి సభ్యురాలు రాజులపాటి లంకమ్మ, యూటీఎఫ్ నాయకులు కే.రవీంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత కుమారి, సుగుణ, మల్లేశ్వరరావు, కె.సురేష్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడిలో దాసు చిట్టి బాబుకు చెందిన 9 ఎకరాల వరిగడ్డి వాము పక్కనే ఉన్న విద్యుత్ లైన్ వైర్లు విపరీతమైన గాలికి రాసుకోవడంతో నిప్పు రవ్వలు వరిగడ్డి వాము పై పడి మంటలు వ్యాపించాయి. గ్రామస్తులు గమనించి బిందెలు, బకెట్లతో నీరు మంటలపై పోసి అదుపు చేశారు. విషయం తెలుసుకున్న గుడివాడ అగ్నిమాపక సిబ్బంది వచ్చి పూర్తిస్థాయిలో మంటలను నివారించినట్లు ఏడిఎఫ్ఒ జే. ఆంజనేయులు గురువారం తెలిపారు. బాధితుడైన కౌలు రైతు దాసు చిట్టిబాబు మాట్లాడుతూ గతంలో కూడా విద్యుత్ వైర్లు రాసుకుని తన ఇంటిపై రవ్వలుపడి మంటలు వ్యాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న శంకర్ నాయక్

అర్హులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను మంజూరు చేయాలి

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్

ప్రజాశక్తి- మైలవరం : మండలంలోని పోరాట నగర్, కనిమేర్ల తండ గ్రామాలలో గురువారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గిరిజనులు, ఆదివాసీలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మంది గిరిజనులు, ఆదివాసీలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎస్టీ కమిషన్ పర్యటిస్తుందన్నారు.2005 సంవత్సరం నుండి సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను మంజూరు చేయాలన్నారు. తాగునీరు, రహదారులు, ఇల్లు, విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలు పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. రుగ్మంతయ్య, తాసిల్దార్ శ్రీనివాస్, కనిమర్ల గ్రామ సర్పంచ్ మోహన్ నాయక్, వెదురుబీడం సర్పంచ్ లావూరు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.లి

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమన్ని చూసి పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ

ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని 16వ వార్డు చెరువు బజారుకు చెందిన తాళ్లూరు శివ ప్రతిపక్ష టిడిపిని వీడి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి జగ్గయ్యపేట నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు సమక్షంలో పార్టీలోకి చేరారు. చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పాలనను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తన్నీరు నాగేంద్ర, స్థానిక నాయకులు సుబ్బారావు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, చింతల కోటేశ్వరరావు, తాళ్లూరు పుల్లయ్య, ఒర్సు చిన్న, తాళ్లూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో ప్రభుత్వం విఫలం : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రాభివృద్ధిలో ఘోరంగా విఫలమై, అభివృద్ధి నిరోధకుడిగా వున్న సీఎం జగన్ అవసరం ఈ రాష్ట్రానికి లేదని తెలుగుదేశం పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ ఘాటుగా ధ్వజమెత్తారు. గురువారం వన్‌టౌన్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బేగ్ మాట్లాడుతూ అనేక ప్రజావ్యతిరేక కార్యక్రమాలను చేస్తున్న జగన్ ఈ రాష్ట్రానికి అవసరమా అంటూ ప్రశ్నించారు. ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక హోదా తేవడానికి ప్రయత్నం చేయనందుకు, ఉద్యోగుల సిపిఎస్ రద్దు చేయనందుకు, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేయనందుకు, యువత, ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేని జగన్ అవసరం లేదన్నారు. అలాగే ప్రతి సంవత్సరం మెగా డిఎస్‌సి అమలు చేయనందుకు, సింగపూర్ తరహాలో అమరావతి రాజధాని నిర్మాణం చేయలేనందుకు, పోలవరం పూర్తి చేయలేని జగన్ ఈ రాష్ట్రానికి ఏం మేలు చేస్తారని బేగ్ ప్రశ్నించారు.

విద్యుత్ భారాలు తగ్గించకుంటే మరో బషీర్‌బాగ్ ఉద్యమం

- కృష్ణలంక 22వ డివిజన్ విద్యుత్ పోరుబాట పాదయాత్రలో దోనేపూడి కాశీనాథ్ హెచ్చరిక
- 30న సబ్ స్టేషన్ల వద్ద వామపక్షాల ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ భారాలను తక్షణమే రద్దు చేయకుంటే మరో బషీర్‌బాగ్ లాంటి ఉద్యమానికి సిద్ధం కావాల్సి ఉంటుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో విద్యుత్ పోరుబాట పాదయాత్ర సిపిఎం ఆధ్వర్యంలో గురువారం జరిగింది. వీధి వీధికి, ఇంటింటికీ తిరుగుతూ ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను పంపిణీ చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. అదనపు విద్యుత్ బిల్లులతో భారంగా తయారయిందని పలువురు వినియోగదారులు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమానుద్దేశించి కాశీనాథ్ మాట్లాడుతూ... విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయడంతో పాటు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను తక్షణం రద్దు చేసుకోకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తోందని హెచ్చరిం చారు. ప్రయివేటు విద్యుత్ కంపెనీల లాభాల కోసమే కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ భారాలు మోపారని దుయ్యబట్టారు. ఆదానీ స్మార్ట్ మీటర్ల కంపెనీ ప్రారంభించడం, స్మార్ట్ మీటర్లు పెట్టాలని మోడీ ఆదేశించడం, జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల టెండర్లు పిలవడం ఇవన్నీ ఆదాని కంపెనీకి ప్రజల సొమ్మును

ధర్నాలో పాల్గొన్న కాశీనాథ్, తదితరులు

దారాదత్తం చేసే కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులు, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల సొమ్మును కొల్లగొడ్తున్నారని అన్నారు. పేదలపై విద్యుత్ భారాలు మోపుతూ ప్రజలను బలిచేస్తున్నారని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బాదుడు కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. విద్యుత్ భారాలకు తోడు ఆస్తి పన్ను, చెత్త పన్ను ,పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఇటువంటి విద్యుత్ భారాలు ఎక్కడా లేవని అన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం, వామపక్షాలు ఈ నెల 30న అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల ఎదుట ధర్నాలు చేస్తున్నాయని, దానికిలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కృష్ణ, తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నగర కమిటీ సభ్యులు కోరాడ రమణ, నాయకులు తాతా సాంబయ్య, కాయల లక్ష్మణరావు, వాజా శ్రీనివాసరావు, టి తాండవకృష్ణ, దమయంతి, పి కొండ, టిసూరిబాబు, ఎస్ కాశియ, విజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డివిరుస్తుందని సిపిఎం మండల కార్యదర్శి సొంబారు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తిరువూరు మండలంలోని గానుగపాడులో గురువారం విద్యుత్ భారాల కరపత్రాలను ఆయన గ్రామస్తులతో కలిసి పంపిణీ చేశారు. ఒకపక్క నవ రత్నాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం వాటిని తిరిగి నిత్యావసర వస్తువులపై, విద్యుత్ ఛార్జీలు పెంచి తీసుకుంటుందని ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై సిపిఎం చేపట్టబోయే ఉద్యమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

తిరువూరులో కరపత్రాలు చూపుతున్న దృశ్యం

కేరళ ముస్లింలీగ్ ఎంఎల్‌ఎకు సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేరళ ముస్లింలీగ్ ఎమ్మెల్యే మొహిద్దీన్‌ను కాంగ్రెస్ నాయకులు షేక్ నాగూర్ శాలువాతో సత్కరించారు. ప్రజానీకానికి ముస్లింలీగ్ పార్టీ చేస్తున్న సేవలను నాగూర్ ప్రశంసించారు. గురువారం వించిపేట నైజాం గేటువద్ద ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో తన కార్యాలయం వద్ద ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ ఆత్మీయ సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మొహిద్దీన్‌ను నాగూర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలీగ్ పార్టీ జాతీయ నాయకులు, కేరళ తిరూర్ నియోజకవర్గం శాసన సభ్యులు మొహిద్దీన్ ,ఏపీ ముస్లింలీగ్ అధ్యక్షులు బషీర్ అహ్మద్, పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు షేక్ నాగూర్, పలు ముస్లిం ఆర్గనైజేషన్ నాయకులు సదస్సులో పాల్గొన్నారు. రైతులను నల్లచట్టాలతో వేధిస్తున్నారని, వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతంపై , రాష్ట్ర రాజకీయాల్లో ముస్లింల ప్రాధాన్యతపై, దేశంలో బీజేపీ చేస్తున్న విద్వేష రాజకీయాలపై, మరిన్ని రాజకీయ అంశాలపై చర్చించటం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజీ గఫ్ఫార్, అల్తాఫ్ హుస్సేన్, యూనుస్, షబ్బీర్, సంధాని పాల్గొన్నారు.

ప్రతిభను ప్రోత్సహించడానికే విద్యార్థులకు బహుమతులు

- 44వ డివిజన్ కార్పొరేటర్ రత్నకుమారి

ప్రజాశక్తి - భవానీపురం : విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతోనే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహంగా నగదు బహుమతులను అందజేస్తున్నట్లు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. గురువారం 44 డివిజన్‌లోని జిఎన్ఆర్ హైస్కూల్‌లో చదివి ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు తన సొంత నిధులతో కార్పొరేటర్ రత్నకుమారి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు .ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ ఈ స్కూల్లో ప్రథమ ర్యాంక్ సాధించిన వారికి రూ. 5 వేలు, ద్వితీయ ర్యాంకు వారికి రూ. 4 వేలు, తృతీయ ర్యాంక్ వారికి రూ. 3 వేలు చొప్పున నగదు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. అలాగే 500 పైగా మార్కులు సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున నగదు

విద్యార్థులను సత్కరిస్తున్న కార్పొరేటర్ రత్నకుమారి,దుర్గారావు

బహుమతిని అందించామని చెప్పారు. మొత్తంగా ఆరుగురు విద్యార్థినీ విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించడం అభినందనీయమని ఆమె అన్నారు. సీఎం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, లేబర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి బుషి, స్కూల్ హెడ్మాస్టర్ వివి .రవికుమార్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలను 84 రోజుల తరువాత గురువారం పర్యవేక్షణ అధికారిగా గ్రేడ్ 1 కార్యనిర్వహణాధికారి హరిగోపినాథ్, ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధాసుబ్రమణ్యేశ్వర రావు, భక్తుల సమక్షంలో లెక్కించారు. హుండీల ద్వారా రూ.29,35,204 లు, శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ద్వారా రూ.61,797 లు, అన్న దానం హుండీ ద్వారా రూ.24,470 లు వెరశి రూ.30,21,471 వచ్చింది.

వరుణ్‌ను సన్మానించిన వాకర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి నందిగామ : నందిగామ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చల్లా విశ్వేశ్వరరావు, దేవికాదేవి కుమారుడు ఎం సెట్ స్టేట్ ఫస్ట్ వచ్చిన వుమేష్ వరుణ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు, వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిరుమామిళ్ల చైతన్య కుమార్ పాలకవర్గం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

త్వరలో నందిగామలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం

- ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్

ప్రజాశక్తి- నందిగామ : వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు నవ నందిగామ కు మరో మణిహారం అని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం రాష్ట్ర మౌలిక వైద్యసదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) అధికారులతో కలిసి పరిశీలించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ ప్రజలకు మల్టీ స్పెషాలిటీ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు వేసిన అడుగులు మరికొద్ది రోజుల్లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన దిశగా ఏర్పాట్లు జరుగుతున్నా యన్నారు. గత ఫిబ్రవరి నెలలో నందిగామకు 100 పడకల ఆసుపత్రుని మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేస్తూ ఆసుపత్రి నిర్మాణానికి నందిగామ పట్టణంలోని జిడిఎంఎం కళాశాల సమీపంలో ఐదు ఎకరాలను ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణానికి రూ.34.48 కోట్లు మంజూరు చేసిందని, త్వరలోనే అట్టహాసంగా శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడిసి ఏఈ సత్యనారాయణ, ఈఈ వెంకన్న నాయుడు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఎమ్మార్వో నరసింహారావు, ఏఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్ బాపట్ల సాంబయ్య, నాయకులు చిరుమామిళ్ల చిన్ని, పట్టా శ్రీను, బండారు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు .



ఆసుపత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

సీటు రాదనే భయంతోనే అసత్య ఆరోపణలు

బుద్ధప్రసాద్ విమర్శలపై సింహాద్రి రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల కాలంలో ఎక్కడైనా తాను ఒక్క రూపాయి అవినీతి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సవాల్

మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

విసిరారు. అవనిగడ్డలోని వైసిపి కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు రోజుల నుండి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తాను కోట్లాది రూపాయలు దోచుకుంటున్నాననీ, కార్యకర్తలు కూడా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారన్నారు. కడవకొల్లు నరసింహారావు సర్వ సైన్య అధ్యక్షుడిగా అంతా తానై నడిపిస్తూ దోపిడీ చేస్తున్నారంటూ తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. దీనికి బదులుగా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నీరు-చెట్టు పేరుతో తన ఇంటి ప్రక్కనే ఉన్న చెరువును తవ్వి అమ్ముకున్న సంగతి గుర్తు లేదా? అని ప్రశ్నించారు. చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో చెరువులు తవ్వి టిడిపి నాయకులు అమ్ముకున్న విషయం తెలియదా? అంటూ ప్రశ్నించారు. పాత ఎడ్ల లంక నుండి ఇసుక, బుసక తరలించి తమ కాంపౌండ్‌లో గుట్టలు పెట్టిన సంగతి మర్చిపోయావా? అంటూ నిలదీశారు. అప్పట్లో ఆ విషయమై వివిధ పత్రికల్లో కథనాలు సైతం వచ్చాయని వివరించారు. తన చుట్టూ ఉన్నవారు మట్టి, ఇసుక, బుసక అమ్ముకొని కోట్లు సంపాదిస్తున్నారంటూ అసత్య ఆరోపణలు చేయటం బుద్ధప్రసాద్‌కు తగదన్నారు. తమపై ఆరోపణలు చేసే ముందుకు మీ ప్రక్కన ఉన్న వారి గురించి తెలుసుకుంటే మంచిదంటూ సలహా ఇచ్చారు. అన్ని రకాల దోపిడీలు, అవినీతికి పాల్పడేవారు టిడిపి నాయకులనే సంగతి గుర్తుంచుకోవాలన్నారు. డెల్టా ఆధునీకీకరణ పేరుతో రూ.160 కోట్లు విడుదల చేస్తే వాటిని దుర్వినియోగం చేయడమే కాకుండా రైతులకు ఉపయోగపడే నిర్మాణాలు కాకుండా నిర్మించి దుర్వినియోగం చేశారని ఘాటుగా విమర్శించారు. ఆనాడు అవుట్ ఫాల్స్ స్లూయిజ్ నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల నేడు తీర ప్రాంతంలో రైతులు తమ పొలాలు బీడు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. జనసేన, టిడిపి కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాయనే క్రమంలో తనకు అవనిగడ్డ సీటు తనకు దక్కదనే ఆందోళనలతో బుద్ధ ప్రసాద్ ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఖండించారు. తమపై అబద్ధపు ప్రచారాలతో అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. అంబటి బ్రాహ్మణయ్య కుమారుడికి దక్కాల్సిన అసెంబ్లీ సీటును పైరవీలు చేసి దక్కించుకొని ఆ కుటుంబాన్ని అణచివేసే విధంగా పనిచేశారన్నారు. ఇప్పుడు ఆ కుటుంబ సభ్యుల మీదే విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కడవకొల్లు నరసింహారావు తమ పార్టీ నాయకుడన్నారు. నియోజకవర్గంలో ఆయన అండదండలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయనపై అవినీతి ఆరోపణలు చేయటం మానుకోవాలని హితవు పలికారు. తాము నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎప్పుడో ఒకసారి బయటికి వచ్చి ఏదో జరిగిపోతున్నట్టు ప్రచారం చేయడం మానుకోవాలని బుద్ధ ప్రసాద్‌కు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, ఎంపీటీసీ సభ్యులు తోట గణేష్, మండల మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు అవనిగడ్డ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పూర్తిగా అందేలా చూడాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందేలా చూడటం కోసం జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టిందని గుడ్లవల్లేరు ఎంపిడిఒ దారపు శ్రీనివాస్ కోరారు. గుడ్లవల్లేరు

మాట్లాడుతున్న ఎంపిడిఒ దారపు శ్రీనివాస్

మండలంలోని వడ్లమన్నాడు సచివాలయంలో 'జగనన్న సురక్ష పథకం' అమలులో భాగంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా జగనన్న సురక్ష పథకం సమర్థవంతంగా అమలుచేయుటకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతోందన్నారు. మండలంలో విజయవంతం చేయటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమిష్టి కృషిచేయాలని సూచించారు. జగనన్న సురక్ష పథకం అమలు సక్రమంగా జరిగే విధంగా వాలంటీర్లు, సచివాల సిబ్బంది శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అబ్దుల్ రహిమాన్ మస్తాన్, ఇఒపిఅండ్ ఆర్‌డి దిలీప్ కుమార్, గ్రామ సర్పంచ్ జ్యోతిలత, కోటప్రోలు నాగు, ఎంపీటీసీ సభ్యులు దిలీప్ కుమార్, వడ్లమన్నాడు పిఎసిఎస్ అధ్యక్షులు శేషం గోపి, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-పమిడిముక్కల

ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసినా విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దటానికి, విద్యాప్రమాణాలు మెరుగుపర్చటానికి కృషిచేయాలని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాసులు కోరారు. మండల కేంద్రమైన పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు క్రమశిక్షణను అలవరిస్తే వారు సన్మార్గంలో పయనించటం ద్వారా ఉన్నతులుగా తయారవుతారన్నారు. పాఠశాలలో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గోరుముద్ద ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతోందన్నారు. పమిడియుక్కల నుంచి వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్తున్న, ఇక్కడికి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు ఘనంగా సత్కార కార్యక్రమం జరిగింది. ఎంఇఒ బి.శ్రీనివాసులు, ఎంఇఒ-2 ఎస్.శ్రీనివాసులు ఉపాధ్యాయులను సత్కరించారు. పమిడిముక్కల ఉన్నత పాఠశాల హెచ్ఎం కేశవ నారాయణ, కపిళేశ్వరపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం.ప్రభాకరరావు, కృష్ణాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, ఎస్‌టియు అధ్యక్షులు దేవరపల్లి కోటయ్య, వీరంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, అనినాకిపాలెం ఉర్దూ పాఠశాల, హనుమంతపురం ప్రాథమిక, చోరగుడి, లంకపల్లి, తాడంకి పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ బి.శ్రీనివాసులు

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి : వ్యకాస

గుడ్లవల్లేరు : ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు, ఆగిపోయిన గ్రామాల్లో పనులు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి రాణి డిమాండ్ చేశారు. మండలంలోని చంద్రాల గ్రామం దళితవాడ సమీపంలోని చెరువు తవ్వకం పనులను మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావుతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వంకాలయలపాటి రాణి మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి

హామీ పనులు నిలుపుదల చేసిన గ్రామాల్లో తిరిగి పనులు కల్పించాలన్నారు. కనీస సౌకర్యాలైన మంచినీరు, టెంట్, మెడికల్ కిట్ సమ్మర్ అలవన్స్ తక్షణం కల్పించాలని కోరారు. రోజు కూలీ రూ.600 ఇవ్వాలనీ, 200 రోజులు పనిదినాలు చూపించాలని కోరారు. పెండింగ్ బిల్లులు రాష్ట్రంలో రూ.300 కోట్లు వరకూ ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఆరు వారాల నుంచి బిల్లులు రావటం లేదని కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామకమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంగలూరు గ్రామకమిటీని 8 మందితో ఎన్నుకున్నారు.

నేటి నుంచి ప్రవేశ పరీక్షలు

గన్నవరం : ఆంధ్రప్రదేశ్ క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం జిల్లాస్థాయిలో బాల బాలికలకు సామర్థ్య పరీక్షలు శుక్ర, శనివారాల్లో గుడివాడ ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి కె.ఝాన్సీ లక్ష్మి తెలిపారు. ప్రతిభ కనబరిచిన బాల బాలికలను గుర్తించి రాష్ట్రస్థాయిలో నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించబోయే ఎంపికలకు పంపుతామని పేర్కొన్నారు. వివరాలకు సెల్ :9494643658లో సంప్రదించాలని కోరారు.

ట్రాక్టర్ కొనే రైతులకు రూ.లక్ష సాయం

గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గంలో ట్రాక్టర్లు కొనుగోలు చేసే రైతులకు తన వంతు సహాయంగా రూ.లక్ష అందించనున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ తెలిపారు. గురువారం గన్నవరంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారని, అందువల్ల రైతుల శ్రేయస్సుకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఉచిత మోటార్ల ఏర్పాటు ద్వారా పోలవరం కుడికాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను రైతుల వ్యవసాయ భూములకు చేర్చడం ద్వారా రైతన్నలకు చేస్తున్న మేలు ఒక చారిత్రాత్మకమన్నారు. ప్రస్తుతం రైతులంతా పూర్తిగా యాంత్రిక పనిముట్లపై ఆధారపడి, మరీ ముఖ్యంగా ట్రాక్టర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తుండడాన్ని, మధ్యతరగతి రైతులు ట్రాక్టర్ల కొనుగోలులో పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించానన్నారు. రైతన్నల ట్రాక్టర్ల కొనుగోలులో తన భాగస్వామ్యం కింద తన సొంతనిధుల నుండి రూ.లక్ష చొప్పున ఆర్థికసహాయం అందించడానికి నిశ్చయించామని తెలిపారు.

ట్రాక్టర్లలో అత్యంత నాణ్యత, అత్యంత మైలేజీ, అత్యంత దృఢమైన ట్రాక్టర్, అత్యంత పేరొందిన ఐచర్ కంపెనీకి చెందిన 380 సెంటర్ గేర్, 480 సెంటర్ గేర్, 551 సెంటర్ గేర్ ట్రాక్టర్లు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు.ట్రాక్టర్లను కొనుగోలు చేయదలచిన గన్నవరం నియోజకవర్గ రైతన్నలు శాసనసభ్యులు కార్యాలయాన్ని సంప్రదించి వివరాలు తెలియజేయాలని కోరారు. రైతాంగం సంక్షేమానికి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

సబ్సిడీపై చేనేత పరికరాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

చేనేత క్లస్టర్‌లో భాగంగా కొత్త రకాల నేత చీరలు నేయించడానికి అవసరమైన పరికరాలు గురువారం అందజేశారు. ప్రభుత్వం ద్వారా సుమారు రూ.25 లక్షలు ఖరీదు చేసే చేనేతకు సంబంధించిన వివిధ పరికరాలు జాకార్డ్ మిషన్లు, అచ్చులు, డాబీమిషన్లు 27 మంది చేనేత కుటుంబ సభ్యులకు 90 శాతం సబ్సిడీతో చిన్నాపురం శ్రీ బాల సరస్వతి వీవర్స్ సొసైటీ ఛైర్ పర్సన్, పర్సన్ ఇంఛార్జి విట్టంశెట్టి వెంకు చేతుల మీదుగా అర్హులైన చేనేత కార్మికులకు అందజేశారు. పాల్గొన్న చేనేత కార్మికులు ప్రభుత్వానికి, బందరు నియోజకవర్గ శాసనసభ్యులు పేర్ని నానికి కృతజ్ఞతలు తెలిపారు.

చేనేత పరికరాలను అందజేస్తున్న విట్టంశెట్టి వెంకు

పత్రికలు సమాజ చలనానికి దోహద పడాలి

విశాలాంధ్ర వార్షికోత్సవంలో ఎన్.వేణుగోపాల్

ప్రజాశక్తి - విజయవాడ : ఏ లక్ష్యాలు నెరవేర్చటానికి పత్రికలు ఏర్పడ్డాయో వాటి ప్రాధాన్యతలు నిర్ణయించుకుని సమాజ చలనానికి దోహదపడాలని వీక్షణం మాసపత్రిక సంపాదకులు ఎన్.వేణుగోపాల్ అన్నారు. విశాలాంధ్ర దినపత్రిక 71వ వార్షికోత్సవ సభ విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం ఆ పత్రిక ప్రధాన కార్యాలయంలో ఈ సభ జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ 'ప్రచార సాధనాలు – బాధ్యతలు – బాధ్యత రాహిత్యం' అనే అంశంపై మాట్లాడుతూ పెట్టుబడి, కట్టుకథల వల్ల బాధ్యతారాహిత్యం వచ్చిందన్నారు. సంఘ్ పరివార్ శక్తులు కట్టుకథలు అల్లుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి కోశాధికారి జి.ఓబులేసు, కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడారు. అనంతరం సుదీర్ఘం కాలం సంస్థలో పని చేసిన ఉద్యోగి మక్కెన సుబ్బారావును దుశ్శాలువాతో సన్మానించారు. విశాలాంధ్ర ఎగ్జిక్యూటీవ్ ఎడిటర్ కూన అజయ్‌బాబు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర సంపాదకులు ఆర్వీ రామారావు, జనరల్ మేనేజర్ పి.హరినాథ్ రెడ్డి, పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ టి మనోహర్ నాయుడు పాల్గొన్నారు.

సమ్మెకు సైతం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అలవెన్స్ ఇవ్వడం లేదన్నారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను కౌన్సిల్‌లో చర్చించడం కానీ, వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే పరిస్థితి విఎంసిలో లేదని అన్నారు. వాటర్ అండ్ డ్రైనేజ్, వెహికల్ డిపో, పార్కు, పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ .జ్యోతిబస్, నగర నాయకులు టి తిరుపతమ్మ, టి ప్రవీణ్, శీలం దాసు, కష్ణవేణి, నల్ల శీను, బత్తుల బ్రహ్మయ్య, జయరావు, సైదులు, బుచ్చిబాబు, యాకోబు, టి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు శ్రీశ్రీ టెక్నో విద్యార్థులు ఎంపిక

విస్సన్నపేట : మండల కేంద్రమైన విస్సన్నపేటలోని శ్రీశ్రీ టెక్నో స్కూల్ ఐదో తరగతి విద్యార్థులు నర్రా కేతన్ చౌదరి, భీమిరెడ్డి సుధీప్ రెడ్డి నవోదయ విద్యాలయాలని ఎంపికయ్యారు. ఆ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు ఎన్.వెంకటేశ్వరరావు, డాక్టర్ బి.వి.రాజేశ్వరరెడ్డి, హెచ్‌ఎం ఎం.రఘునాథ్, ఎన్.లక్ష్మీ, అభినందించారు.

CHANGE OF NAME

I MANDADI KARUNA (Old name) D/o. MANDADI RAMESH H-no: 5-25, Ayyappa Swamy Temple Gollapudi Vijayawada (Rural) Andhara Pradesh State. I have changed my name as CHANUMOLU KARUNA my name known as my W/o . CHANUMOLU VENKATA RAVI TEJA.

Date 22-06-2023 Place :VIJAYAWADA

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA O.S.No.2008/2021

Between:
Jannu Ravi Kumar, S/o J.Vara Prasad, Aged about 41 years, D.No.61-7/10-13, Ranigarithota, Krishnalanka, Vijayawada. ...Plaintiff

And

1.A.Hema Phani, S/o Chitti Babu, Hindu, Aged about 42 years, D.No.8/261, Srirampuram, Gudiwada, Krishna-521361.
2.A.Chitti Babu, S/o. Subba Rao, Hindu, Aged about 63 years, D.No.8/261, Srirampuram, Gudiwada, Krishna-521361. ... Defendants

పై నెంబరు దావాను ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం ప్రతివాదులు, 1 మరియు 2 లపై వాది దాఖలు చేసుకొనిఉన్నాడు. సదరు ప్రతివాదులకు ఎన్ని సార్లు సమన్లు పంపినను తీసుకొనని కారణముగా కోర్టు వారు ఈ పబ్లికేషన్ ను ఆర్డర్ చేయుచు ది.12-07-2023వ తేదిన ఉ.10-30 ని॥లకు 1 మరియు 2 ప్రతివాదులు స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షపణల ఉన్న యెడల తెలుపుకొనవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

Vijayawada,
Date:21-06-2023.

**Allu Krishna Kishore,
Advocate For Plaintiff,
31-9-8/12, Magantivari Street,
Maruthy Nagar, Vijayawada,
Cell:9440174040**

IN THE COURT OF II ADDL., JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA O.S.No.937/2019

Between:
Syndicate Bank Now Canara Bank, Buckinghampet Branch, Vijayawada. ...Plaintiff

And

T.Venkata Raghurama Pradeep and another ...Defendants

1st Defendant:- Thota Venkata Raghurama Pradeep, S/o T.Sambasiva Rao, Resident of D.No.30-19-31, Durgaagraharam, Vijayawada-03.
2nd Defendant:- Mohammed Ameen Basha, S/o. Sardar Basha, Resident of D.No.27-33-27, Shop No.4, SVR Complex Gudavallivari Street, Governorpet, Vijayawada-02.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 05-07-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 05-07-2023 at 10-30 A.M, either in person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

**MD.HAYAD B.Com.,B.L.,
Advocate, #41-9-18,
L.R.K.Towers, SF-2, 2nd Floor,
Ramalayam Street, Naidupeta,
Krishna lanka, Vijayawada-13.**

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టునందు
ఓ.యస్.నెం.44/2021

రెడ్డిపల్లి శివ పార్వతి ...వాది
మరియు
నున్న కోటేశ్వరి ...ప్రతివాది

పైన తెలిపిన దావాలో ప్రతివాది అయిన నున్న కోటేశ్వరి D/o నున్న పెద వెంకటేశ్వరరావు, డోర్ నెం.2-30, చిలుకూరు పోస్ట్, ఇబ్రహీమ్ పట్నం మండలం, కృష్ణాజిల్లా-521456 వాది యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు ది.04-07-2023వ తేదిన వాయిదా వేసినారు. కావున సదరు నున్న కోటేశ్వరి గారు సదరు తేదీన ఉదయం 10-30 గంటలకు సదరు కోర్టుకు హాజరై స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై వారియొక్క వాదనలు వినిపించుకోగలరు. అలా హాజరు కాని యెడల సదరు కేసులో వారు తెలుపుకొనునది ఏమీలేదని భావించి కోర్టువారు వాది యొక్క పరోక్షంలో కేసును పరిష్కరించగలరు.

కోర్టు వారి ఆర్డరు పై ఇవ్వబడిన నోటీసు

వాయిదా తేది:04-07-2023

ఇట్లు
**ఆలూరు సుధాకరరావు,
అడ్వకేట్,
విజయవాడ-4**

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA O.S.NO.38/2022

Between:-
State Bank of India, RACPC-I, SAR wing Rep.by it□s Chief Manager, Vijayawada ...Plaintiff

and

Bavarji Nagendra Prasad, S/o Anjaneyulu R/o D.No.872, Old Rajiv Nagar, Vaddera Colony, Vijayawada-15. ...Defendant

పై నెంబరు దావాను బ్యాంకు వారు లోను రికవరి నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావానందు ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.04-07-2023వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున సదరు ప్రతివాది ది.04-07-2023వ తేది ఉదయం గం॥ 10-30 ని॥లకు శ్రీ కోర్టువారి ముందు ప్రత్యక్షంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా:04-07-2023

**V.RAJA SURESH,
Advocate,
D.No.41-18-53,
Tirumalarao Street,
Krishnalanka,
Vijayawada-13,
Cell:9346221022**

IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE AT, NUZIVEEDU O.S 356/2019

Between:
Mattapudi Chandra Bose ....Plaintiff/వాది
Vs
Patan Muneer Khan S/o.Patan Ismail Khan, R/o. 4-30-2/3, Flat No.BI, Swarna Apartments, Itha Nagar, Tenali, Guntur Dist. ...Defendant/ప్రతివాది

పై నెంబరు దావా లోని ప్రతివాది వాదిపేర వ్రాసియిచ్చిన విక్రయ ఖరారు ఎగ్రిమెంటు ప్రకారం, వాది పేర షెడ్యూలు ఆస్తిని రిజిష్టరు చేయమని పలుమార్లు కోరిననూ, చేయక కాలయాపన చేయుచున్నందున వాది దావా దాఖలు చేయగా, ప్రతివాద్కి ఏమైన అభ్యంతరములు ఉన్న ఎడల తెల్పుకునే నిమిత్తం ది.28-07-2023 వాయిదా. సదరు ప్రతివాది వాయిదా రోజు ఉదయం 10-30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెల్పుకొనవలయును. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానింపబడును.

కోర్టువారి ఉత్తర్వులతో

Nuziveedu,
20-06-2023.

ఇట్లు
**BEERAM SUBBARAO,
Advocate for Plaintiff**

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA O.S.NO.1948/2022

Between:-
State Bank of India, RACPC-II, Rep.by it□s Chief Manager, Vijayawada ...Plaintiff

and

Dalapat Singh Rajput
S/o Jawahar Singh Rajput,
D.No.27-23-73, Maruthi Mirror Center,
Gopalareddy Road, Vijayawada-2 ...Defendant

పై నెంబరు దావాను బ్యాంకు వారు లోను రికవరి నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.04-07-2023వ తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు శ్రీ కోర్టువారి ముందు ప్రత్యక్షంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా:04-07-2023

**V.V.P.Dharma Rayudu,
Advocate,
Lotus Land Mark,
Sector 1, Road No.6,
House No.38, Ayodya Nagar,
Vijayawada.
Cell:9849964983.**

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA IA:2005/2021 in O.S.No.2008/2021

Between:
Jannu Ravi Kumar, S/o J.Vara Prasad, Aged about 41 years, D.No.61-7/10-13, Ranigarithota, Krishnalanka, Vijayawada. ...Petitioner/Plaintiff

And

1.A.Hema Phani, S/o Chitti Babu, Hindu, Aged about 42 years, D.No.8/261, Srirampuram, Gudiwada, Krishna-521361.
2.A.Chitti Babu, S/o. Subba Rao, Hindu, Aged about 63 years, D.No.8/261, Srirampuram, Gudiwada, Krishna-521361. ...Respondents/Defendants

పై నెంబరు దావాను/ పిటీషన్‌ను ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం రెస్పాండెంట్సు 1 మరియు 2 లపై పిటీషన్ దాఖలు చేసుకొనిఉన్నాడు. సదరు రెస్పాండెంట్సు 1 మరియు 2లకు ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనని కారణముగా కోర్టు వారు ఈ పబ్లికేషన్ ను ఆర్డర్ చేయుచు ది.12-07-2023వ తేదిన ఉ.10-30 ని॥లకు 1 మరియు 2 రెస్పాండెంట్సు స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

Vijayawada,
Date:21-06-2023.

**Allu Krishna Kishore,
Advocate for Petitioner,
31-9-8/12, Magantivari Street,
Maruthy Nagar, Vijayawada,
Cell:9440174040**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I. A NO : 829/2022
IN
O. S NO: 8/2013

పసుపులేటి వీరమణికంఠ నాయుడు మరియొకరు
.... పిటిషనర్స్ /వాదులు
వర్సెస్
పసుపులేటి వెంకటేశ్వర్లు మరియు 10 మంది ఇతరులు .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To
1) జయ మంగళం పెదిన్ టిమ్మ వురఫ్ పెద్దింటమ్మ భర్త లేటు ప్రభుదాస్ (8 వ రెస్పాండెంటు)
2) జయ మంగళ నాగరాజు తండ్రి లేటు ప్రభుదాసు (9వ రెస్పాండెంటు)
3) జయ మంగళ సంతోష్ కుమార్ తండ్రి లేటు ప్రభుదాసు (10వ రెస్పాండెంటు)
4) జయ మంగళ వెంకన్న వురఫ్ వెంకటేశ్వర్లు (11వ రెస్పాండెంటు)

రెస్పాండెంట్లు 8 టు 11 R/o డోర్ నెంబర్ 2-70 రామాలయం గుడి ఎదురు, పెనుమలంక వురఫ్ పెనుమకలంక గ్రామం, మండవల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా (పూర్వం) ప్రస్తుత కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటిషనను దావాలో 5వ ప్రతివాదిగా చూపబడిన జయ మంగళ ప్రభుదాసు గారు దావా పెండింగులోయుండగా మరణించి నందున వారి తాలూకు వారసులైన మిమ్ము దావాలో పార్టీలుగా చేర్చు పిటీషను దాఖలు లో జరిగిన ఆలస్యమును గూర్చి మన్నించమని కోరుచూ పిటిషనర్లు సెక్షన్ 5 L.M. act క్రింద దాఖలు చేసిన పై నెంబరు పిటిషనులో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన జారీకానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది 05-07-2023 న ఉదయం 10:30 ని.కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలవకముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

అద్దంకి ఇట్లు
20-06-23
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్ అద్దంకి,
పిన్ : 523201, బాపట్ల జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం: 9948788290

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I. A NO 830/2022
IN
O.S NO 8/2013

పసుపులేటి వీరమణికంఠ నాయుడు మరియొకరు
.... పిటిషనర్స్ /వాదులు
వర్సెస్
పసుపులేటి వెంకటేశ్వర్లు మరియు 10 మంది ఇతరులు .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To
1) జయ మంగళం పెదిన్ టిమ్మ వురఫ్ పెద్దింటమ్మ భర్త లేటు ప్రభుదాస్ (8 వ రెస్పాండెంటు)
2) జయ మంగళ నాగరాజు తండ్రి లేటు ప్రభుదాసు (9వ రెస్పాండెంటు)
3) జయ మంగళ సంతోష్ కుమార్ తండ్రి లేటు ప్రభుదాసు (10వ రెస్పాండెంటు)
4) జయ మంగళ వెంకన్న వురఫ్ వెంకటేశ్వర్లు (11వ రెస్పాండెంటు)

రెస్పాండెంట్లు 8 టు 11 R/o డోర్ నెంబర్ 2-70 రామాలయం గుడి ఎదురు, పెనుమలంక వురఫ్ పెనుమకలంక గ్రామం, మండవల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా (పూర్వం) ప్రస్తుత కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాదిగా చూపబడిన జయ మంగళ ప్రభుదాసు గారు దావా పెండింగులోయుండగా మరణించి నందున వారి తాలూకు వారసులైన మిమ్ము దావాలో పార్టీలుగా చేర్చు పిటీషను దాఖలు లో జరిగిన అబేట్ మెంట్ పిరియడును సెట అసైడ్ చేయమని ఆర్డర్ 22 రూల్ 9 సీపీసీ ప్రకారం పిటిషనర్లు దాఖలు చేసిన పై నెంబరు పిటిషనులో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన జారీకానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది 05-07-2023న ఉదయం 10:30 ని.కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలవకముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

అద్దంకి ఇట్లు
20-06-23
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్ అద్దంకి,
పిన్ : 523201, బాపట్ల జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం: 9948788290

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO 831/2022
IN
O.S NO 8/2013

పసుపులేటి వీరమణికంఠ నాయుడు మరియొకరు
.... పిటిషనర్స్ /వాదులు
వర్సెస్
పసుపులేటి వెంకటేశ్వర్లు మరియు 10 మంది ఇతరులు .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To
1) జయ మంగళం పెదిన్ టిమ్మ వురఫ్ పెద్దింటమ్మ భర్త లేటు ప్రభుదాస్ (8 వ రెస్పాండెంటు)
2) జయ మంగళ నాగరాజు తండ్రి లేటు ప్రభుదాసు (9వ రెస్పాండెంటు)
3) జయ మంగళ సంతోష్ కుమార్ తండ్రి లేటు ప్రభుదాసు (10వ రెస్పాండెంటు)
4) జయ మంగళ వెంకన్న వురఫ్ వెంకటేశ్వర్లు (11వ రెస్పాండెంటు)

రెస్పాండెంట్లు 8 టు 11 R/o డోర్ నెంబర్ 2-70 రామాలయం గుడి ఎదురు, పెనుమలంక వురఫ్ పెనుమకలంక గ్రామం, మండవల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా (పూర్వం) ప్రస్తుత కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాదిగా చూపబడిన జయ మంగళ ప్రభుదాసుగారు దావా పెండింగులోయుండగా మరణించి నందున వారికి చట్టప్రతినిధులు - లీగల్ రిప్రజెంటెటీవులుగా మిమ్ములను చేర్చమని కోరుచూ పై నెంబరున పిటిషనర్లు ఆర్డర్ 22 రూల్ 4 సీపీసీ ప్రకారం పిటిషను దాఖలు చేసియుండగా సదురు పిటిషన్ పై పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయ ములు నోటీసులు పంపిన జారీకానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది 05-07-2023 న ఉదయం 10:30 ని.కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలవ కముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

అద్దంకి ఇట్లు
20-06-23
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్ అద్దంకి,
పిన్ : 523201, బాపట్ల జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం: 9948788290

ఎంఇఒ గోపాలరావును సత్కరిస్తున్న యుటిఎఫ్ నేతలు

గుడ్లవల్లేరు ఎంఇఒగా గోపాలరావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండల విద్యాశాఖ అధికారిగా జి.గోపాలరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు మండల యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గోపాలరావు పెదన బట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తుండగా సర్వ శిక్ష అభియాన్ సీఎంవోగా బాధ్యతలు నిర్వహించారు. అక్కడ నుండి ఎంఇఒ-గా గుడ్లవల్లేరు ఎంఇఒగా బాధ్యతలు చేపట్టారు. 2021 నుండి ఇప్పటివరకు ఇన్చార్జ్ ఎంఇఒగా కొనసాగారు. ఈ సందర్భంగా ఎంఇఒ జి.గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. విద్యార్థులకు సులువైన మార్గంలో విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు టి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.హరి శ్రీనివాస్, గంద్రపు శీను, రత్నాకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26 నుండి సార్వత్రిక విద్యాపీఠం పరీక్షలు : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం గుంటూరు వారు నిర్వహించే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 26వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 నుండి 10 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. 10వ తరగతిలో మొత్తం 535 మంది అభ్యర్థులు రాయనున్నారని తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌లో 1002 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారన్నారు. ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు మచిలీపట్నంలో ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పరీక్షలకు హాజరగు అభ్యర్థులు ప్రారంభ సమయానికి అరగంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలను నో ఫోన్ జోన్లుగా ప్రకటించినందున విద్యార్థులు, పరీక్షల సిబ్బంది, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఫోన్లను తీసుకురాకూడదని డిఇఒ తెలిపారు.

డిఎస్‌సి-2008, 1998 అభ్యర్థులకు కౌన్సెలింగ్ : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

డిఎస్సి 2008, డిఎస్సి 1998 లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా మినిమం టైం స్కేల్‌లో కాంట్రాక్టు పద్ధతిలో నియామకం పొందిన అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పునః నియామకం కోసం శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా తెలిపారు. 2008 అభ్యర్థులు 115 మంది శుక్రవారం ఉదయం 10 గంటలకు, 1998లో నియామకం పొందిన 192 మంది అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటలకు మచిలీపట్నంలోని తమ కార్యాలయంలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని కోరారు.

జగనన్న సురక్షపై అవగాహన

ఉంగుటూరు(గన్నవరం) : ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు అధ్యక్షతన గురువారం ఆముదాలపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లు అవగాహనా సమావేశం జరిగింది. ఇఒ పిఆండ్ ఆర్‌డి ఎం.అమీర్ బాషా, ఎంపిడిఒ కార్యాలయ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

24న గుడివాడలో న్యాయ సేవల శిబిరం

ప్రజాశక్తి-గుడివాడ

వివిధ చట్టాలు, ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో ఈనెల 24న గుడివాడలో న్యాయ సేవల శిబిరం ఏర్పాటు చేస్తున్నారని గుడివాడ ఆర్‌డిఒ పి.పద్మావతి వెల్లడించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాలులో అధికారులతో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉదయం 10 గంటలకు గుడివాడలో వికెఆర్, వివిఎన్ అండ్ ఎజికె ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో న్యాయ సేవల శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం అమలయ్యే చట్టాలు గురించిన అవగాహన కల్పించడంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ పి.జాషువా, పలువురు న్యాయమూర్తులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించటానికి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, డిఆర్‌డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఎంపీడీవో ఏవి రమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ పద్మావతి

24న దళిత విద్యార్థులకు నగదు పురస్కారాలు

గుడివాడ : ఈ నెల 24న 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ కృష్ణాజిల్లా అధ్వర్యంలో నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు అధ్యక్షుడు కోడూరు కృష్ణారావు, ట్రెజరర్ సింగవరపు నాగమల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు రేమల్లి నీలాకాంత్(పసి), బండి గోవర్ధనరావులు తెలిపారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో 24న జరిగే కార్యక్రమం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక ఐఎంఎ ఎదురుగా గల ఘంటసాల ఫంక్షన్ హాలులో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం అందించామన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్సరేటర్ అఫ్ ఫారెస్టు ఎన్.ప్రదీప్‌కుమార్, మాజీ జనరల్ పోలీసు డైరెక్టర్ టి.సునీల్‌కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్, మాజీ రాష్ట్ర కమిషనర్ అఫ్ ఇన్‌కాంట్రాక్స్ ఉప్పులేటి దేవిప్రసాద్, మాజీ ఐఎఫ్ఎస్‌లు జూపూడి ప్రసాద్, కాకోల్లు భస్మాకరరావు పాల్గొంటున్నారన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కోడూరు కృష్ణారావు తదితరులు

మానవతా సేవా సంస్థ కార్యదర్శిగా నారాయణరావు

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్)

బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ మానవతా సేవా సంస్థ 2023-24 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షులుగా కూరెళ్ల సుబ్బాచారి, కార్యదర్శిగా కళ్లేపల్లి నారాయణరావు, కోశాధికారిగా పాబోలు గణేష్ బాబు, ఉపాధ్యక్షుడుగా దయాల ప్రభాకరరావు, సహాయక కార్యదర్శిగా ఘంటా ఇందిరదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అప్పన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. తాను కూడా మానవతా సంస్థను ఆదర్శంగా తీసుకొని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. హనుమాన్ జంక్షన్‌కు చెందిన పాలడుగు ప్రభాకరరావు మనవడు పాలడుగు రామకృష్ణ అంతిమ యాత్రకు ఉపయోగపడేలా ఫ్రీజర్ బాక్స్‌ను మానవతా సంస్థకు అందచేయడం సంతోషంగా ఉందని అన్నారు. బాపులపాడు మండల మాజీ ఎంఇఒ, ప్రస్తుత పెదపాడు మానవతా సంస్థ అధ్యక్షులు కె ఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ సేవలకు డొనేషన్స్ అందిస్తున్న సభ్యులలో 150 నుండి 170 మంది రిటైర్డ్ ఉపాధ్యాయులే ఉండటం సంతోషమన్నారు. విజయవాడ మానవతా చైర్మన్, మాజీ ఎక్స్ నేవీ ఆఫీసర్ సి బి జి బాబు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. మానవతా సంస్థ ముఖ్యులు మారుబోయిన కోటేశ్వరావు మాట్లాడుతూ తమ సంస్థలో ఫిక్సడ్ డిపాజిట్ అమౌంట్ మొత్తం రూ.22 లక్షలు ఉన్నాయన్నారు. వాటిలో రూ.8 లక్షలు విద్య కోసం, మిగిలిన రూ.14 లక్షలు వివిధ సేవాకార్యక్రమాలకు ఉపయోగిస్తామన్నారు. హనుమాన్ జంక్షన్‌లో మానవతా సంస్థ కార్యాలయం ఏర్పాటుకు తమ విద్యార్థి నెర్సు వాసు రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చారన్నారు. గుంటూరులో పనిచేసి రిటైర్డ్ అయినా పోలీస్ కమ్యూనికేషన్ అధికారి బాణాల నరసింహారావు సత్యవతి దంపతుల పెద్ద కుమారుడు కొత్త భవనం నిర్మించుకున్న సందర్భంగా రూ.50 వేలు విలువ గల ఎలక్ట్రికల్ సామాన్లు, నగదును అందించారు. ఇప్పటివరకు 9 యూనిట్లు ఉన్నాయని ఇంక మరికొన్ని యూనిట్లు ఏర్పాటు చేసే దిశలో ప్రయానిస్తున్నట్లు అందులో భాగంగా తేలప్రోలు, గన్నవరం, ఉప్పులూరు, కంకిపాడు యూనిట్లు త్వరలోనే ఏర్పాటుచేస్తామని సంస్థ సభ్యులు కోటేశ్వరరావు తెలిపారు.

మానవతా సేవా సంస్థ నూతన కార్యవర్గం వీరే...

రామ కోటేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కడవ రామ కోటేశ్వరరావు వర్ధంతిని వైసిపి కార్యాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మండల అభివృద్ధికి రామకోటేశ్వరరావు చేసిన కృషిని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ గాజుల జయ గోపాల్, గ్రామ పులిగడ్డ మాజీ సర్పంచ్ దాసి హాజీ బాబు, పరుచూరి గోవర్ధన్, కొండవీటి కిషోర్, మండల ట్రేడ్ యూనియన్ నాయకులు గార్లపాటి గోపి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పరుచూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

కౌలు రైతుల అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో సిసిఆర్‌సి గుర్తింపుకార్డులపై కౌలు రైతులకు గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ ఎస్ వి ఎల్ రామకృష్ణ మాట్లాడుతూ కౌలు గుర్తింపు కార్డులు ఉంటే కౌలు రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడివ జె ఎస్.జయప్రద, ఎఒ సౌరమ్మ, ఎంఏఒ, వీఆర్వో, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న ఆర్‌కె

గుడివాడ : గుర్తుతెలియని వృద్ధునికి అండగా నిలిచి వృద్ధుల నేస్తంగా మరోసారి రుజువు చేసుకున్న జనసేన నాయకుడు

మాచర్ల రామకృష్ణ(ఆర్.కె)ను పలువురు అభినందించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రకాశం జిల్లా కరిచేడు గ్రామానికి చెందిన 75 సంవత్సరాల నందిగం సామ్యేలు గత 4రోజుల నుండి నడవలేని స్థితిలో ఉండడంతో పలువురు జనసేన ఆర్‌కెకు సమాచారం అందించారు.

యోగా మానసిక వికాసానికి దోహదం

ప్రజాశక్తి-పెదపారుపూడి

యోగా సాధన ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించొచ్చునని ఉపాధిహామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నత్తా స్ఫూర్తి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మహేశ్వరపురం గ్రామ చెరువు సెంటర్ వద్ద ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పనుల వివరాల పట్టిక పక్కాగా నిర్మించిన స్థలంలో ఉపాధి హామీ కూలీలతో ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బాజీ బాబు యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రంగారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యూలా రాణి, శంకర్ గౌరీ, శివాజీ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

యోగాలో పాల్గొన్న ఉపాధి హామీ పథకం కూలీలు

సింగిల్ మేజర్ డిగ్రీ కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభమవుతున్న నాలుగు సంవత్సరాల సింగిల్ మేజర్ డిగ్రీ ప్రోగ్రాములపై గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్, కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ కె రామ్మోహన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సింగిల్ మేజర్ డిగ్రీ ప్రాధాన్యతను, నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సుల ప్రయోజనాల గురించి దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి ఈ సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెడుతున్న సింగిల్ మేజర్ డిగ్రీ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు తమకు ఆసక్తి గల రంగంలో రాణించటానికి కావలసిన మేజర్ సబ్జెక్ట్ వాటితో పాటు పరిమిత సంఖ్యలో ఇతర మైనర్ సబ్జెక్టులను ఎంపిక చేసుకునే వెసులుబాటు కలుగుతుందని వెల్లడించారు. మైనర్ సబ్జెక్టులుగా ఎంపిక చేసుకున్న పాఠ్యాంశాలను కళాశాలలో మాత్రమే కాకుండా ఆన్లైన్ మాధ్యమం ద్వారా కూడా పూర్తి చేసుకునే సౌలభ్యం విద్యార్థులకు కలుగుతుందని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గతంలో సబ్జెక్టు మూడు ప్రధాన సబ్జెక్టుల విధానంలో విద్యార్థి ఇష్టా ఇష్టాలకు తావు లేకుండా ఏదైనా డిగ్రీ ప్రోగ్రాం లో ప్రవేశం పొందితే ఆ ప్రోగ్రాం కు సంబంధించిన అన్ని సబ్జెక్టులను విద్యార్థి తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉండేదని ప్రస్తుత సింగిల్ మేజర్ డిగ్రీ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు తమకు ఇష్టమైన సబ్జెక్టుపై ఎక్కువ సమయం కేటాయించటం ద్వారా విజయం సాధించగలరని సూచించారు. ఈ విధానంలో విద్యార్థులు మేజర్ సబ్జెక్టుతోపాటు మైనర్ సబ్జెక్టులో కూడా పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం లో ప్రవేశం పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, అకడమిక్ ఆఫీసర్ జి చక్రవర్తి ప్రొఫెసర్ రాజేష్ జంపాల, విభాగాధిపతులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లింపునకు నెలాఖరు వరకు గడువు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను వడ్డీ లేకుండా చెల్లించడానికి ఈ నెలాఖరు నాటికి గడువు ఉందని, దీనిని గృహ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. ఈ మేరకు వివంసిలోని తన చాంబర్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతూ...ఆస్తి పన్ను చెల్లింపుకు ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటును వినియోగించుకొని, సకాలంలో పన్ను బకాయిలను వివంసికి చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. నగరంలోని మూడు సర్కిల్స్ పరిధిలో ఉన్న కార్యాలయాల్లోని అన్ని క్యాష్ కౌంటర్లు ఆదివారం కూడా పని చేస్తాయని, ఆ రోజు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని అన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

24న లలిత జ్యూయలరీ 50వ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : లలిత జ్యూయలరీ 50వ షోరూమ్‌ను నెల్లూరులో ఈనెల 24వ తేదీన ప్రారంభించనున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం. కిరణ్‌కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని హోటల్ నందు గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 39 సంవత్సరాలకుపైగా సేవలను అందిస్తూ ఎంతో మంది ఆదరణపొందినట్లు తెలిపారు. ఇపుడు 50వ స్టోర్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. తమ కుమార్తెలు భక్తి కిరణ్, భవ్య కిరణ్‌లు ప్రారంభిస్తారన్నారు. ధన వందనం పేరుతో కొత్త పథకంతో బంగారం కొనుగోలు చేసే ఆఫర్లను అందిస్తున్నామని తెలియచేశారు. 24వతేదీన ఉదయం 8 గంటలకు సూళ్లూరుపేట నందు, అదే రోజు ఉదయం 10.35 గంటలకు గూడూరునందు , సాయంత్రం 5 గంటలకు నెల్లూరు నందు షోరూమ్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు.

విత్తనం నాటిన రైతులు

ప్రజాశక్తి-వీరులపాడు : మండలంలో పలు గ్రామాల్లో బుధవారం కురిసిన భారీ వర్షాలకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వివిధ పంటలను విత్తనాలు నాటి వ్యవసాయ పంటలను ప్రారంభించారు. గురువారం ఉదయం నుండి కూలీలు పొలాల్లో పత్తి మొక్కజొన్న విత్తనాలు నాటారు. జుజ్జూరుగ్రామంలో పెద్ద ఎత్తున పత్తి సాగు చేపట్టారు. జగన్నాధపురం, చౌటపల్లి, చట్టనవరం, జయంతి, పెద్దాపురం, గ్రామాల్లో మొక్కజొన్న సాగు పెద్ద ఎత్తున రైతులు చేపట్టారు. ఇప్పటికే వ్యవసాయ సీజన్ 2 వారాలు వెనకబడిపోయిందని, ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు ఉంటే తమకు లాభసాటిగా ఉంటుందని రైతులు అంటున్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా ప్రారంభించుచున్న "జగనన్న సురక్ష" కార్యక్రమముపై గురువారం అవగాహన కార్యక్రమము నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి జి ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి పి బాలాజీ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి సాంబశివరావు, తహశీల్దార్ సూర్య రావు, మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు పాల్గొన్నారు.

తొలగించిన ఓట్లపై విచారణ జరపాలి : బొండా

మీడియాతో మాట్లాడుతున్న బొండా ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేయాలని చూస్తుందని, దీనిలో భాగంగానే ఓటర్ల జాబితాను తారు మారు చేసే ప్రక్రియకు పూనుకుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. విజయవాడ సెంట్రల్‌నియోజకవర్గంలో ఓటర్ల తారుమారు, ఓట్ల అవకతవకల నివేదికను సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, విజయవాడ నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను వివంసిలోని తన చాంబర్‌లో బొండా ఉమామహేశ్వరరావు గురువారం కలిసి పలు అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికార వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీచేసే రీతిలో ఓటర్ల జాబితాను తారుమారు చేస్తుందని విమర్శించారు. తన నియోజకవర్గం పరిధిలోని అర్హులైన ఓటర్ల తొలగింపు అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి, జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో తెలియజేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా అంతా అవకతవకలుగా తయారయిందని, అధికార వైసిపి అధికారులను ఉపయోగించుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికయినా తొలగించిన ఓటర్ల జాబితాను పారదర్శకంగా పరిశీలించి, ప్రతి ఒక్కరికీ ఓటు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, వల్లభనేని రాజేశ్వరి, నాయకులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్ట్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం లోని గణపతిరావు రోడ్డులో నిర్మాణంలో వున్న కల్వర్ట్ పనులను గురువారం కార్పొరేటర్లు పరిశీలన చేశారు. 54వ డివిజన్ కార్పొరేటర్ ఆర్షద్‌తో కలిసి 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీ గణపతిరావు రోడ్ కల్వర్ట్ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌ను త్వరగా కల్వర్ట్ పనులు మరియు రోడ్ పనులను వేగవంతం చేసి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాటానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

9న ములాయంసింగ్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ -గుంటూరు జాతీయ రహదారి పక్కన నాగార్జున వర్సిటీ వద్ద ములాయం సింగ్ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని నిర్వహణా కమిటీ సభ్యులు పట్టా మధు, బిసి సంఘం నేత కేసన శంకరరావు తెలిపారు. నగరంలోని ఓహోటల్‌లో విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలై 9న జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అఖిలేష్ యాదవ్‌తో పాటు తమిళనాడు, కర్నాటక ముఖ్య మంత్రులు పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో లాకా వెంగళరావు యాదవ్, శ్రీదేవి పలువురు పాల్గొన్నారు.

హెల్త్ ఫ్లెక్స్ ద్వారా వైద్య సంప్రదింపులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద ఈఎంఆర్ ప్లాట్‌ఫారమ్ అయిన హెల్త్ ఫ్లెక్స్ టెక్నాలజీస్ సంస్థ రాష్ట్రంలో కార్యకలాపాల విస్తరణకు ప్రణాళికలు రూపొందించినట్లు సంస్థ ప్రతినిధి ఈశ్వర్ కుమార్‌ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ వివిధ ప్రాంతాలలో వద్య చికిత్సలుపొందిన వారిని సంప్రదించి వారి యోగ క్షేమాలు తెలుసుకుంటుందని తెలిపారు. ఈఏడాది సుమారు 3.5 లక్షల మందితో సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు. కంపెనీ రోజువారి సంప్రదింపులలో ప్రతి ఒక్కరికీ తమ ఆరోగ్యం గురించి తెలియచేయడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తెలియ చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ స్పెషాలిటీ విభాగాలలోరోజుకు 2300 మంది కటే ఎక్కువ మందితో డాక్టర్లుసంప్రదింపులు జరిపి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

హాయర్ సంస్థకు ఐఎస్ఐ సర్టిఫికేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉపకరణాల పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న డీప్ ఫ్రీజర్ బ్రాండ్ హాయర్‌సంస్థ ఐఎస్ఐ సర్టిఫికేషన్ సాధించినట్లుసంస్థ అధ్యక్షులు ఎన్.ఎస్. సతీష్. ఒక ప్రకటనలో తెలిపారు. హోమ్ అప్లయన్సెస్‌లో గ్లోబల్ లీడర్‌గా , 14 ఏళ్ల పాటు మేజర్ అప్లయన్సెస్ నెంబర్ బ్రాండ్‌గా ఉందన్నారు. ఈసర్టిఫికెట్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జారీ చేసిందని తెలిపారు. హాయర్‌సంస్థ అందించే ఉత్పత్తులు, భద్రత, మన్నిక, పనితీరుతో పాటు అత్యుత్తమ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని ధృవీకరించిందని తెలిపారు. తమ తయారీ యూనిట్‌కు ఐఎస్ఐ సర్టిఫికేషన్ రావడం ఆనందంగా ఉందన్నారు. రానున్న కాలంలో మరింత నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అందించనున్నట్లు తెలిపారు.

మాజీ సైనికులంతా ఐక్యంగా ఉండాలి

- సైనిక బోర్డు డైరెక్టర్ వి.వెంకటరెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సైనిక బోర్డు డైరెక్టర్ బ్రిగేడియర్ విశిష్ట సేవ మెడల్ గ్రహీత వి. వెంకటరెడ్డి అన్నారు. గురువారం గాంధీనగర్ యన్. జి. ఓ హోమ్ లో రాష్ట్ర మాజీ సైనిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సైనిక బోర్డు డైరెక్టర్ వి. వెంకట రెడ్డి హాజరయ్యారు. అంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సైనికుల పరిష్కారానికి రాష్ట్రంలోని అన్ని సంఘాలు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సైన్యం లోని వివిధ హోదాలో పనిచేసి రిటైర్మెంట్ తీసుకొని రాష్ట్ర నికి వచ్చిన తరువాత వారికి ఉద్యోగాల లో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రం లో మాజీ సైనికులకు కలిపిస్తున్న రిజేర్వేషన్ల ఉపయోగ పడే విధంగా చేస్తాం అన్నారు. రాష్ట్ర లోని పది లక్షల జనాభా కలిగిన మాజీ సైనికుల కుటుంబాల కు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ సైనికుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు సుబేదార్ ఉడి ముడి రాజు,జనరల్ సెక్రటరీ కుమార్, మోటూరి శంకర్ రావు, యన్టీఆర్ జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు సుబేదార్ గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు, రాష్ట్రం లోని అన్ని జిల్లాల మాజీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు బీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.